TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 53 శనివారం, మార్చి 21, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com




### వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక

# న్యాయానికి పెద్దపీట

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బడ్జెట్‌లో 'ప్రజా క్షేమం - సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు రంగాలకు భారీగా నిధులు కేటాయించారు.
బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చిన 5 కీలక రంగాలు ఇవే:
1. వ్యవసాయం, రైతు సంక్షేమం (రూ. 23,179 కోట్లు)
రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా, పంట బీమా, రుణమాఫీ పథకాలకు తెలంగాణ బడ్జెట్లో అగ్రతాంబూలం ఇచ్చారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు.
2. విద్య, నైపుణ్యాభివృద్ధి (రూ. 26,674 కోట్లు)
రేవంత్ సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకుల పాఠశాలల నిర్మాణం,



స్కిల్ యూనివర్సిటీతో యువతకు ఉపాధి కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (), స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు భారీగా నిధులు కేటాయించారు.
3. ప్రజా పాలన - ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మి (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం), గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసరమైన నిధులను పుష్కలంగా కేటాయించారు.
4. మౌలిక సదుపాయాలు (మూలధన వ్యయం: రూ. 47,267 రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాల నలో ఆగిపోయిన పనులను చేయడంపై దృష్టి పెట్టారు.
5. సామాజిక భద్రత (బీమా పథకాలు)
ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగు.

## కొత్తగా 2లక్షల మందికి పింఛన్లు, 5లక్షల బీమా - బడ్జెట్‌లో కొత్త పథకాలను ప్రకటించిన భట్టి

**హైదరాబాద్ :** తెలంగాణ బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి కేటాయింపులు పెంచడంతో పాటు పలు కొత్త పథకాలను శ్రీకారం చుడుతున్నట్లు డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారు. 1. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం : తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమం కోసం సామాజిక అంతరాలతో సంబంధం లేకుండా పేద, మధ్యతరగతి, ధనిక అని తేడా చూడకుండా రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా పథకం కింద భరోసా లభిస్తుంది. జూన్, 02, 2026 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ పథకానికి బడ్జెట్‌లో రూ.4 వేల కోట్లు కేటాయించారు. 2. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు : ప్రస్తుతం కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, డిజిటల్ సదుపా యాలతో ప్రత్యేక రవాణా వ్యవస్థలను ఏర్పాటు చేసి అన్ని వనరులతో కూడిన తెలంగాణ పబ్లిక్ స్కూళ్లుగా మార్పు చేయాలని భావిస్తున్నట్లు భట్టి బడ్దెట్ ప్రసంగంలో తెలిపారు. విద్యా కమిషన్ ప్రతిపాదనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు



చెప్పారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ నుంచి 12 వ తరగతి వరకు 1500 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తామన్నారు. ఇందుకోసం బడ్జెట్?లో రూ.500 కోట్లు ప్రతిపాదించారు. 3. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీ డియట్ కోర్సు చదువుతున్న విద్యార్థులకు ఇకపై నూతనంగా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల మాదిరే ఇక్కడ అమలు చేయనున్నారు. బడ్జెట్ లో రూ.100 కోట్లు ప్రతిపాదించారు. వచ్చే విద్యా సంవత్సరం (2026--27) నుంచి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థుల కు నాణ్యమైన పోషకాలతో రాష్ట్రంలో నూతనంగా బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అందించనున్నారు. ఈ బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రతి విద్యార్థికి వారానికి మూడు రోజులు పాలు, మిగతా మూడు రోజులు రాగి జావ అందిస్తారు. దీనికోసం బడ్జెట్ లో రూ.800 కోట్లు కేటాయించారు.

### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం




**హైదరాబాద్ :** పవిత్ర రంజాన్(ఈద్-ఉల్-ఫితర్) పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధుమి త్రుల ందరితో సంతోషంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అన్నారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలతో ఆధ్యాత్మిక చింతన పెంచుకునే ఈ పండుగ.. సోదరభావాన్ని పెంపొంది ంచాలని ఆకాంక్షించారు. ముస్లింల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, లౌకికవాదానికి పెద్దపీట వేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

### నర్సరీ నుంచి ఇంటర్ వరకూ

# ఒకే విద్యా విధానం



**హైదరాబాద్ :** ప్రవేశపెట్టిన బడ్జెట్ భవిష్యత్తుకే మైలురాయి వంటిదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యానికి బడ్జెట్‌లో పెద్ద పీట వేశామని, అన్ని రంగాలు, అన్ని వర్గాలకు నిధులు కేటాయించామని తెలి పారు. జూన్ నుంచి ప్రతి కుటుంబానికి ఇం దిరా కుటుంబ జీవిత బీమా ద్వారా రూ.5 లక్షల పరిహారం ఇస్తామన్నారు. విద్యారంగ సం స్కరణలకు, ప్రజారోగ్య సంరక్షణకు అధిక నిధు లు కేటాయించామన్నారు. విలేకరులతో నిర్వ హించిన చిట్‌చాట్‌లో ఆయన ముచ్చ టించారు.జాతీయ విద్యా విధానానికి అనుగు ణంగా రాష్ట్ర విద్యావిధానంలో మార్పు లుంటా యని చెప్పారు. ప్రీ ప్రైమరీ నుంచి విలేకరులతో నిర్వ హించిన చిట్‌చాట్‌లోప్లస్ టూ వరకు ఒకేచోట చదివేలా విద్యావిధానం ఉంటు ందన్నారు. విద్యావ్యవస్థలో సమూలంగా మార్పు లు తెస్తున్నామని, వాటిపై కమిటీ అధ్య యనం చేస్తోందని తెలిపారు. విద్యావ్యవస్థలో మార్పులపై కమిషన్ నివేదికే ఫైనల్ కాదని చెప్పారు. జాతీయస్థాయి అధ్యయనం తర్వాత విద్యావ్యవస్థలో మార్పులుంటాయని స్పష్టం చేశారు.మూసీ విషయంలో వెనుకాడేదే లేదు : మూసీ పునరుజ్జీవం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బాధితులను మాత్రం ఆదుకుంటామని తెలిపారు. మూసీ అభివృద్ధికి అప్పులు ఇచ్చేందుకు ఏడీబీ సిద్ధంగా ఉందన్న ఆయన డీపీఆర్ సాంకేతిక నిపుణుల ద్వారానే తయారవుతోందని పేర్కొన్నారు. మూసీ డీపీఆర్ పూర్తయ్యాక నిధుల కోసం కేంద్రానికి దరఖాస్తు చేస్తామన్నారు. భూముల అమ్మకానికి కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని కాకపోతే నిధులను రాష్ట్రప్రయోజనాలకు ఉపయోగించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాలేదు కానీ రూ.44 వేల కోట్ల అప్పు చెల్లించి నట్లు చెప్పారు. ఆర్థిక వెసులుబాటు చూసుకొని గ్యారంటీలు అమలు చేస్తున్నామని హరీశ్, కేటీఆర్, కేసీఆర్‌కు ఏం చెప్పినా చెవుటోడి ముందు శంకం ఊదినట్లేనని ఎద్దేవా చేశారు.

# అంకెల ఆర్భాటాలు

### కేటాయింపుల ప్రగల్భాలే: బండి సంజయ్



**హైదరాబాద్, మార్చి 20:** తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'మోసం.. దగా.. ప్రజా వంచన బడ్జెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు. అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. ఆదాయాన్ని పండబెట్టి.. అప్పుల కోసం అర్రులు చాచే బడ్జెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిం చడంలో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభు త్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపిం చారు. 'మహిళలను మళ్లీ వంచించారు... తులం బంగారం తుస్.. రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని.. రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు అంటూ ప్రకటించినా ఒక్క రూపాయి కూడా కేటా యించలేదని తెలిపారు. ఆరు గ్యార ంటీలకు పాడె కట్టే బడ్జెట్ ఇదని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు.

### ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేదాకా కాంగ్రెస్

# సర్కార్‌ను నిలదీస్తాం



**హైదరాబాద్ :** ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని స్పష్టం చేశారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గన్‌పార్క్ నుంచి అసెంబ్లీకి ర్యాలీకి బయల్దేరి వచ్చారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యమని గ్యారంటీ కార్డులు ఇచ్చి భద్రం చేసుకోమన్నారని గుర్తుచేశారు. ఇంతవరకు ఒక్క గ్యారంటీని నెరవేర్చిందని లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల తరపున వృద్ధులు, వితంతువుల తరపున బడ్జెట్ ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. రూ.2500 మహాలక్ష్మీ నిధులు ఎప్పుడిస్తారని నిలదీస్తామని తెలిపారు. కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు నీటిమూటలయ్యాయని విమర్శించారు.బడ్జెట్‌లో రైతులకు, బీసీలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. సంక్రాంతి, ఉగాది గడిచినా రైతు భరోసా పడలేదని అన్నారు. ఉద్యోగాలపై బొంకుతున్న కాంగ్రెస్‌ను అసెంబ్లీలో నిలదీస్తామని తెలిపారు. హామీలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.

### అకాల వర్షాలతో పంట దెబ్బతిన్న రైతన్నలను

# ఆదుకుంటాం



**అమరావతి, మార్చి 20 :** అకాల వర్షాలతో పంట దెబ్బతిన్న రైతన్నలను ఆదుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రైతన్నలు అధైర్య పడొద్దని.. అండగా ఉంటామని భరోసా కల్పించారు. అకాల వర్షాలతో పంట నష్టంపై సీఎం తన క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఈరోజు(శుక్రవారం) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.పంట నష్టంపై రెండో రోజూ సీఎం సమీక్ష.అకాల వర్షాలతో సంభవించిన పంట నష్టంపై వరుసగా రెండో రోజూ సీఎం సమీక్షించారు. భారీ గాలులు, అకాల వర్షాలు, వడగళ్లతో దెబ్బతిన్న పంటల వివరాలను తెలుసుకున్నారు. 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు వివరించారు. వీటి విలువ రూ.40 కోట్లుగా అధికారులు తేల్చారు. 9 జిల్లాల్లో 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో అరటి, బొప్పాయి, మిరప, కూరగాయలు, మామిడి, ఆరెంజ్, నిమ్మ పంటలు దెబ్బతినట్లు అధికారులు వెల్లడించారు. ఉద్యాన పంటల నష్టం విలువ రూ.22.68 కోట్లుగా అంచనా వేశారు.ఎల్పీజీ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష..అలాగే, ఎల్పీజీ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో గ్యాస్ సిలిండర్ల సమస్య తలెత కుండా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్జీ, ఈవీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇరాన్ -- ఇజ్రాయల్ యుద్ధంతో గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినక ముందే అప్రమత్తం కావాలని సూచించారు. ఫర్టిలైజర్లు, పెట్రోల్, డీజిల్ లోటు రాకుండా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆలయాలకు ఎల్పీజీ సరఫరాలో ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు

## గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన

**హైదరాబాద్, మార్చి 20:** గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నేతలు నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, పాడి కౌశిక్ రెడ్డి తదితర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ నిరసనలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'కాంగ్రెస్ బాకీ కార్డుల' ప్లకార్డులను ప్రదర్శించారు. ప్రభుత్వ హామీల అమలుపై పాటల రూపంలో నిరసన తెలిపారు బీఆర్ఎస్ నేతలు.రైతు భరోసా, రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు, వరి పంటకు ప్రతి ఎకరాకు 500 రూపాయల బోనస్, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేలు, రైతు



కూలీలకు ఏడాదికి రూ.12 వేలు, విద్యా భరోసా కార్డు కింద విద్యార్థులకు రూ.5 లక్షల బాకీపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మూడు నెలల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మూడో బబ్జెట్‌లో కూడా ఆరు గ్యారెంటీలపై చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు.

# రంజాన్ పండుగ సందర్భంగా. ఈద్గా వద్ద సొంత ఖర్చుతో ఏర్పాట్లు



**తౌఫీక్ అహ్మద్ ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు**

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకొని మక్తల్ పట్టణ శివారులోని ఈద్గా వద్ద శనివారం రోజు చేయబోయే ప్రార్థనలు పురస్కరించుకొని శుక్రవారం రోజు 16 వ వార్డు స్థానికులు తౌఫీక్ అహ్మద్ ...తన సొంత ఖర్చులతో ఏర్పాట్లు చేశారు.ప్రతి ఏటా రంజాన్ సందర్భంగా వేలాది సంఖ్యలో హాజరయ్యే ఈద్గా వద్ద సొంత ఖర్చుతో టెంటు ఒ షామియానులు ఏర్పాట్లు చేస్తున్న తౌఫీక్ అహ్మద్ ను మక్తల్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్, స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నిరంజన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, ఆధ్వర్యంలో శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు సర్ఫరాజ్ ,అన్వర్ హుస్సేన్ ,హైదర్ తదితరులు పాల్గొన్నారు.

# విస్సన్నపేట కానిస్టేబుల్ మొగులూరి వంశీకృష్ణ కు ప్రతిష్టాత్మక ఉత్కృష్ట సేవా పతాకం

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ మిషన్ పేట న్యూస్,మార్చి.21**



విస్సన్నపేట పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా పనిచేస్తున్న మొగులూరి వంశీకృష్ణ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ కులమతాలకు అతీతంగా సేవలు అందించి మంచి పేరు సంపాదించారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఉత్తిష్ట సేవ పథకం కు ఆయనను ఎంపిక చేయడం గర్వకారణంఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ,తన సేవలను గుర్తించి ఈ గౌరవం అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజల సేవలో మరింత నిబద్ధతతో పనిచేస్తానని అన్నారువారి భవిష్యత్తు వృత్తి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని అందరూ ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.?

# ఉగాది సందర్భంగా కేటీఆర్‌ను కలిసిన వసుమల్ల గౌతమ్

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**



ఉగాది పండుగ సందర్భంగా కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన యువజన నాయకుడు గౌతమ్.ఈ సందర్భంగా ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన గౌతమ్.జిల్లాలో యువత అభివృద్ధి, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతంపై కేటీఆర్‌తో చర్చించారు.కేటీఆర్ కూడా గౌతమ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

# సారపాకలో నూతన పాఠశాల భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




**మన మహతి న్యూస్ భద్రాచలం** సారపాకలోని జీపీఎస్ రాజీవ్ నగర్ పాఠశాలలో రూ.20 లక్షల వ్యయంతో ఐటిడిఏ ఇంజనీరింగ్ శాఖ ద్వారా మంజూరైన నూతన భవనానికి పినపాక ఎమ్మెల్యే పాయం వేంకటేశ్వర్లు భూమిపూజ నిర్వహించారు. జూలై 31లోపు భవనం పూర్తి చేసి అందిస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ తెలిపారు. గిరిజన సంక్షేమ అభివృద్ధి పనులను వేగవంతంగా, కాలపరిమితిలో పూర్తి చేస్తున్నందుకు భద్రాచలం ఐటిడిఏ ఇంజనీర్లను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏఈ ప్రసాద్, పాఠశాల హెచ్ఎం, సిబ్బంది, మండల శాఖ అధికారులు, సారపాక సర్పంచ్ కిషోర్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# భూస్వాములకు సింహస్వప్నం కామ్రేడ్ తాను నాయక్ ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ పైన తాను నాయక్ గారి 77వ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది .





**ఖమ్మం :** కార్యక్రమంలో తెలంగాణ జాగృతి గిరిజన సమాఖ్య బంజారా నాయకులు హాజరయ్యారు వర్ధంతి వేడుకలను ఉద్దేశించి తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి భానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరగని పోరాటం సలిపిన యోధుడు కామ్రేడ్ నాయక్ బంజారా కమ్యూనిటీ లోనే మొట్టమొదటి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్న కుటుంబం తాను నాయక్ ది సాయి ద రైతాంగ పోరాటంలో తాను నాయక పాత్ర ఎంతో కీలకమైనది ఒకపక్క కాసిం రాజ్వి సైన్యం గిరిజన తండాల పైన గ్రామాల పైన దాడులు చేస్తూ గొడ్డు గోదని చిత్రం చేస్తూ మహిళలపై అరాచకాలను చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ భూములు గుంజుకుంటున్న సందర్భంలో దేశముకు కడారి నర్సింగరావు దొర తాను నాయక్ ను మట్టు పెట్టాలని పథకం వేస్తున్నారు తండా యువకులను మహిళలను వృద్ధులను తండ మధ్యలో కూర్చోబెట్టి పైన వరిగడ్డి వేసి నిప్పు పెట్టి తగలబెట్టాలని చూస్తున్న సందర్భంలో తాను నాయక్ కాసిం రాజ్విని గర్జిస్తూ నా ప్రజలను ఏమైనా చేస్తే నీ అంతు చూస్తానని వారి ముందుకు వస్తాడు ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం మేరకు కానునాయకును కడారి నర్సింగరావు దొర ఆచూకీ కనిపెట్టి పట్టుకొని ఎడ్ల బండి చక్రాలకు కట్టేసి తుపాకులతో కాల్చుకుంటూ బండిని రాళ్ళ గుట్టలు కంప చెట్లలో నుంచి ముందుకు ఎడ్లను కొడుతూ బండిని పోనిస్తూ ఉంటారు కామ్రేడ్ తాను నాయక్ శరీరం తూట్లు తూట్లుగా మాంసపు ముద్దలు రాలిపడుతూ ప్రాణాలు కోల్పోతాడు అంతం చేస్తే ఆ తండాల నుంచి గిరిజన యువకులు దళంలో చేరారని కమ్యూనిస్టు పార్టీ దరికి రారని ఈ ఘాతుకానికి పూనుకుంటారు తను నాయక చనిపోతూ కూడా కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి ఎర్రజెండా వర్ధిల్లాలి దున్నేవానికి భూమి అంటూ ప్రాణాలు దులుతాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాములు దేశముక్కలు జర నుండి పది లక్షల ఎకరాల భూమిని విడిపించి ప్రజాపరం చేస్తారు ఈనాటి యువకులు తాను నాయక్ స్ఫూర్తిని పొంది ప్రజా సమస్యల పట్ల రాజీలేని పోరాటాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు పోవాలని అన్నారు వెలుగుమట్ల బాధితులకు పూర్తిస్థాయి న్యాయం జరిగేంత వరకు 740 మందికి నిరుపేదలైనటువంటి వాళ్ళందరికీ అక్కడ వేసుకున్న ప్రతి గుడిసెకు పక్కా ఇండ్లు మంజూరు చేసి భూమి పట్టా ఇచ్చేంతవరకు తెలంగాణ జాగృతి వారి పక్షాన నిలబడుతుంది పాలకులతో కలపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోడ వీరన్న నాయక్ రమేష్ నాయక్ బంజారా సీనియర్ నాయకులు భీముడు నాయక్ భూక్యరాంబాబు నాయక్ రేఖ చౌహన్ జాగృతి రాష్ట్ర కార్యదర్శి గుంటి సుందర్ జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ కార్యదర్శి వనం నాగేందర్ రాష్ట్ర నాయకురాలు అనిత చౌదరి వినోదాభాయ్ గణేష్ నాయక్ అరవింద నాయక్ శీను నాయక్ రమేషు రామకృష్ణ వీరన్న రాంబాబు రాంబాబు కృష్ణ పాల్గొన్నారు

# మల్కాజిగిరి మున్సిపల్ పరిధిలో కమిషనర్ పర్యటన: పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ కీసర మార్చి 20:**ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి (ఐఏఎస్) శుక్రవారం దమ్మాయిగూడ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యంగా పి.ఎస్. రావు నగర్ కాలనీ మరియు భవానీ నగర్ కాలనీలలో పర్యటించి, అక్కడి క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా సమీక్షించారు.ముఖ్య




అంశాలు:పారిశుధ్య నిర్వహణ: కాలనీల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని, చెత్త సేకరణ మరియు డ్రైనేజీ నిర్వహణలో ఎటువంటి జాప్యం ఉండకూడదని శానిటేషన్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ ఆదేశాలు: నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలు మరియు ప్రజలకు ఇబ్బంది కలిగించే అంశాలపై టౌన్ ప్లానింగ్ విభాగానికి కీలక సూచనలు జారీ చేశారు. అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం: స్థానిక నివాసితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రగతి ప్రణాళికలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. పాల్గొన్న అధికారులు:ఈ పర్యటనలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత , ఇతర విభాగాల ఉన్నతాధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 20:** మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నాగారం మున్సిపాలిటీకి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు ఎంపీని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షల వెల్లువనాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల



చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఎంపీ నివాసానికి చేరుకొని, పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు. ప్రజా సేవలో ఈటల రాజేందర్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.పాల్గొన్న ముఖ్య నేతలుఈ వేడుకల్లో నాగారం మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి, నాయకులు మెరుగు శ్రీనివాస్ రెడ్డి, నరేష్, కౌకుట్ల రాహుల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, చారి, రాజు, జలీల్ పాల్గొన్నారు.అలాగే మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి పాండే, భాస్కర్, కృష్ణ చారి మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై ఎంపీకి తమ మద్దతు, శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ తనపై చూపుతున్న అభిమానానికి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మక్తల్ లో శరవేగంగా 150 పడకల ఆసుపత్రి పనులు

**-దసరాలోపు పూర్తి చేయాలని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశం..పనులు పరిశీలించిన స్థానిక కాంగ్రెస్ నాయకులు**



**మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**

మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పాడి, పశు సంవర్ధక డెయిరీ ,క్రీడా, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో 150 పడకల ఆసుపత్రి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రాబోయే దసరా పండుగ లోపు 150 పడకల ఆసుపత్రి పనులు పూర్తిచేసుకుని



ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించగా.. స్థానిక కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రోజు ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తికాగా.. ఆస్పత్రిలోపల ఇంటీరియర్ పనులు ప్రారంభమయ్యాయని, అతి త్వరలో ఈ పనులను సైతం పూర్తి చేసి రాబోయే దసరా లోపు మంత్రి శ్రీహరి సూచనల మేరకు ఆస్పత్రిని 100 శాతం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అల్కూరి రవికుమార్ తెలిపారు. నియోజకవర్గ ప్రజలు మెరుగైన వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా, స్థానికంగా మక్తల్ పట్టణంలోనే అత్యవసర సేవలకు అందుబాటులో ఉండే విధంగా.. అత్యధిక సదుపాయాలతో, సువిశాల స్థలంలో 150 పడకల ఆసుపత్రి ప్రారంభించడమే కాకుండా అతి తొందరగా పూర్తి చేయిస్తున్న ఘనత మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కి దక్కుతుందని, 150 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తిగా మంత్రి వాకిటి శ్రీహరి చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. వారితోపాటు ఏడవ వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నిరంజన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, సర్ఫరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విస్మరించబడ్డ విద్యారంగం ఉద్యోగ, ఉపాధ్యాయులు.

**తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నరసింహ రవీందర్**

**మన మహతి. న్యూస్.ప్రతినిధి నారాయణపేట. జిల్లా**

2026 - 27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్య, మానవ వనరులకు కేటాయించింది 26,674 కోట్లు మాత్రమే. ఇది మొత్తం బడ్జెట్లో 8.2%. ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన మంచిదే అయినా గత సంవత్సరం కంటే రూ 3,566 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు విటన్నిటి కోసం సరిపోకపోవచ్చు . అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్నభోజనం నాణ్యత పెంపుగురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన పట్టించుకోలేదు గత సంవత్సరం 7.58 శాతం కేటాయించగా, ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారు. విద్యకు 15% కేటాయిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ వరుసగా 3వ బడ్జెట్లో కూడా నెరవేరలేదు.అసలు పి ఆర్ సి డి ఎ పెండింగ్ బిల్స్ పై శ్రద్ధ లేకపోవడం దారుణం.



ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ సూచన చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షించి కనీసం 18% కేటాయించాలని టిపియుయస్ డిమాండ్ చేస్తుంది.ఉద్యోగుల ఆరోగ్య పథకానికి రూ 1056 కోట్లు కేటాయింపును స్వాగతిస్తున్నా అవి దారి మళ్లకుండ చూడాలి .ఉద్యోగుల ఆరోగ్య పథకానికి అయ్యే ఖర్చు మొత్తం రూ రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఉద్యోగులకు, పెన్షనర్లకు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలి. ఆ నిధులకు మరికొన్ని జోడించాలి తెలంగాణ పీఆర్సీ అమలు గురించి గానీ, అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ పెండింగ్ బిల్స్, ణూ లు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదు ఇప్పటికే పిఆర్సీ అమలు 33 నెలలు ఆలస్యమైంది.ఆరు నెలల్లో మంచి పిఆర్సీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం దారుణం . జిల్లా అధ్యక్షులు నరసింప జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ నారాయణపేటతెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం -తపస్.

# ఖాన్ దొడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి మంత్రి సతీమణి.

**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. మాగనూర్ మండలం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, పేద ప్రజల కలల్ని నిజం చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గోకులపోల్ల ఆంజనేయులు-- శాంతమ్మ, అనపోళ్ళ తాయప్ప--లీలావతి, వై శ్రీనివాస్-- అశమ్మ కు ఇండ్లు మంజూరు చేయబడినవి. కోరుకున్న కొద్ది నెలల్లోనే వారి సొంత ఇల్లు అనే కల సాకారం కావడం చాలా ఆనందకరమైన విషయం.ఈ రోజు వారి జీవితాల్లో మరపురాని రోజు. నూతన గృహప్రవేశ వేడుక ఎంతో ఆనందోత్సాహాలతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వాకిటి శ్రీహరి మంత్రివర్యుల సతీమణి లలితమ్మ గారు హాజరై, గృహప్రవేశాన్ని ప్రారంభించి, లబ్ధిదారులకు బట్టలు అందజేసి



ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, ప్రతి కుటుంబం సొంత ఇంట్లో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి హౌసింగ్ ఏఈ మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ్. పంచాయతీ సెక్రటరీ సర్పంచ్ సంగోళ్ళ వెంకటేష్ ఉప సర్పంచ్ దుకాణం శ్రీనివాస్ కృష్ణ మండలం యువజన కాంగ్రెస్ షేక్ సర్ఫరాజ్.పల్లె సురేష్ వార్డ్ మెంబర్లు, క్రీష్టా మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ తారేష్ మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాలి చేసుకున్న "సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని బానోత్ నందిని.



పార్థివ దేహాన్ని గాంధీ ఆసుపత్రి తరలించిన లిమేడిపల్లి పోలీసులు.



**హైదరాబాద్ 19, మహతి న్యూస్ ప్రతినిధి** :-డ్యూటీలో ఉన్నా లిడా.రాజ్ కుమార్ జాదవ్ కి సమాచారం అందిన వెంటనే చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం ఇచ్చి, త్వరగా పోస్ట్ మార్టం చెపించిన అనంతరం ఉచిత అంబులెన్స్ ద్వారా పార్థివ దేహాన్ని "దేవుని తండా" కి పంపటం జరిగింది.డా.రాజ్ కుమార్ జాదవ్ పోలీసులతో మాట్లాడుతూ ఈ ఘటనపై సరైన దర్యాప్తు చేసి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు ప్రభుత్వం నిరుపేద గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.కాగా సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ 3తీస ఎముతీ చదువుతున్న బాణోత్ నందిని ది ఉమ్మడి కరీంనగర్, సిరిసిల్ల జిల్లా చందుర్తి (దేవుని తండా) కి చెందిన బాణోత్ తేజ్యా నాయక్ రెండవ కుమార్తె మొన్న వచ్చిన బీటెక్ 3ర్డ్ రిజల్ట్ లో ఫస్ట్ క్లాస్ లో పాస్ అయింది, కానీ నిన్న రాత్రి మేడిపల్లి పీఎస్ పరిధిలో తను ఉంటున్న పీజీ హాస్టల్ లో ఉరివేసుకుని ఆత్మహత్యా చేసుకోవటం కాకలంరేపింది. ఇంకా సరైన కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కార్పొరేషన్ టెండర్ల గందరగోళానికి కారణం ఎవరు??:ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్

**కలెక్టర్ సమక్షంలో టెండర్లు తీయాలి**

**సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్**

**మన మహతి న్యూస్ కొత్తగూడెం** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో పట్టణ పరిధిలోని పలు రకాల టెండర్ల విషయంలో గందరగోళం నెలకొనడానికి గల కారణం ఎవరో అని ఆవాజ్ పట్టణ కార్యదర్శి సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్ జలాల్ ప్రశ్నించారు. కార్పొరేషన్ హోదా వచ్చినప్పటికీ యావత్ 60 డివిజన్లకు సంబంధించిన ఎలాంటి పనులైన టెండర్ ఒకటే వేయడం వల్ల కార్పొరేషన్ కి లాభం వస్తుందని కానీ కొత్తగూడెం వేరు పాల్వంచ వేరు సుజాతనగర్ వేరు సెక్టార్లుగా చూస్తూ టెండర్లు పిలవడం భవిష్యత్తుకు నష్ట ధారయకమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా జరుగుతున్న గందరగోళ పరిస్థితుల్లో ప్రస్తుతం సంత, డైలీ మార్కెట్, కబేలా టెండర్లలో కూడా జరుగుతుండడం బాధాకరమని ఆయన తెలిపారు. టెండర్లు పిలిచిన తర్వాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం



అధికారులు ఎందుకు వ్యవహరించారో ఎందుకు గందరగోళ్లపడి తలబడుతున్నారో అర్థం కావడం లేదని ఆయన ఆరోపించారు. టెండర్లు కొంతమందికి కేటాయించి మరల ఘర్షణ తర్వాత టెండర్లు రద్దయ్యాయి అధికారం మాకు ఉంది అంటూ అధికారులు చెబుతుండడం ఏంటని ఆయన ప్రశ్నించారు. టెండర్లు ఎవరేసినా మాకు అభ్యంతరం లేదని అధికారులు పాలకవర్గం నిబంధనలు పాటించి కార్పొరేషన్ కు నష్టం రాకుండా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. జరుగుతున్న టెండర్ ప్రక్రియలో కలెక్టర్ సమక్షంలో టెండర్లు వచ్చినవారికి కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ కి టెండర్ల విషయంలో అభివృద్ధి విషయంలో ఎలాంటి నష్టం వచ్చిన కచ్చితంగా పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు

# పాతబస్తీలో.. ట్రాఫిక్ ఆంక్షలు

మక్కా మసీదు వద్ద శుక్రవారం నిర్వహించే జుమాతుల్ విదా ప్రార్థనల దృష్ట్యా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్ర 4 గంటల దాకా వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. నయాపూల్ నుంచి చార్మినార్ వైపు వచ్చే వాహనాలను మదీనా జంక్షన్ వద్ద సిటీ కాలేజీ వైపు మళ్లిస్తారని చెప్పారు. నాగుల చింత, శాలిబండ నుంచి చార్మినార్ వైపు వచ్చే వాహనాలను హిమ్మత్‌పురా జంక్షన్ వద్ద హరిబౌలి, వోల్గా హోటల్ వైపు మళ్లిస్తారు.చౌక్ మైదాన్ నంచి వచ్చే వాహనాలను కోట్లా అలీజా లేదా మొఘుల్‌పురా వైపు.. మూసాబౌలి నుంచి వచ్చే వాహనాలను మోతీగల్లి వద్ద ఖిల్వత్ గ్రౌండ్, రాజేశ్ మెడికల్ హాల్, శాలిబండ, ఫతే దర్వాజ వైపు.. గుల్జార్ హౌస్ వైపు వచ్చే



వాహనాలను ఏతబార్ చౌక్ వద్ద మండి మీరాలం మార్కెట్ లేదా బీబీ బజార్ వైపు మళ్లిస్తారు. మిట్టి కా షేర్ నుంచి గుల్జార్ హౌస్ వైపు వాహనాలను అనుమతించరని వెల్లడించారు. వీటిని ఘాన్సీ బజార్ మీదుగా హైకోర్టు రోడ్డు, ఖిల్వత్ వైపు మళ్లిస్తారు.అవసరాన్ని బట్టి ఏపీఏటీ నుంచి వచ్చే వాహనాలను మండి మీరాలం మార్కెట్ వైపు మళ్లిస్తామని ట్రాఫిక పోలీసులు తెలిపారు. మదీనా, పత్తర్‌గట్టి నుంచి వచ్చే భక్తుల కోసం గుల్జార్ ఫంక్షన్ హాల్‌లో పార్కింగ్ సౌకర్యం కల్పించారు. యాకుత్‌పురా, నూర్‌ఖాన్ బజార్, తలాబ్ కట్టా, దబీర్‌పురా నుంచి వచ్చేవారి కోసం ముఫీద్ ఉల్ అనామ్ గ్రౌండ్, చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా నుంచి వచ్చే వారికి చార్మినార్ బస్ టెర్మినల్‌లో సంతోష్‌నగర్, తలాబ్ కట్టా, మొఘుల్ పురా నంచి వచ్చే వారి కోసం ఖిల్వత్ గ్రౌండ్‌లో పార్కింగ్ స్థలం కేటాయించారు.

## జాటోత్ ఠాను నాయక్ వర్ధంతి: గిరిజన హక్కుల సాధనకు పోరాటం కొనసాగించాలని పిలుపు



**మన మహతి న్యూస్ పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో శుక్రవారం గిరిజన పోరాట యోధుడు జాటోత్ ఠాను నాయక్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దేశముఖ్ రామచంద్ర రెడ్డి దొరలు, రజాకార్లు, భూస్వాములను ఎదిరించి వీరమరణం పొందిన ఠాను నాయక్ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. భూమి, భుక్తి, సమానత్వం కోసం జరిగిన ఆ పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.వెట్టి చాకిరి నిర్మూలన, పీడిత ప్రజల చైతన్యం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. గిరిజన హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జాటోత్ ఠాను నాయక్ విగ్రహం ఏర్పాటు కోసం గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు రమేష్ రాథోడ్ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నాయక్ సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్,ఉపేందర్ నాయక్,అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో యోధుడు జాటోత్ ఠాను నాయక్ వర్ధంతి

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జి.ఎల్.ఎన్.జే.ఏ.సి) ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోత్ ఠాను నాయక్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా జి.ఎల్.ఎస్.జే.ఏ.సి ఆధ్వర్యంలో శుక్రవారం జాక్ సెక్రటరీ జనరల్ బానోత్ రమేష్ నాయక్, వైస్ చైర్మన్ లావుద్య ప్రసాద్ నాయక్ అధ్యక్షతన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మూడ్ గణేష్ నాయక్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, షాబీర్ పాషా పాల్గొని జాటోత్ ఠాను నాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జాటోత్ ఠాను నాయక్ చేసిన త్యాగాలు, భూస్వాములు మరియు రజాకార్లకు వ్యతిరేకంగా చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.భూమి, భుక్తి, సమానత్వం కోసం జరిగిన ఆ పోరాటంలో ఠాను నాయక్ కీలక పాత్ర పోషించారని, పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప యోధుడని కొనియాడారు. వచ్చే ఏడాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్ధంతి సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాగే ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో దయానంద్, భట్టు జంకిలాల్,బి.శంకర్ నాయక్,సురేష్,రునవల్ వీరన్న,భూక్యా వెంకట్,బిచ్చ, మంగీలాల్,దేవి లాల్, మోహన్,బి.శంకర్,మూడ్ బాలాజీ,బానోత్ శ్రీనివాస్, లావూరి శ్రీనివాస్,లావుద్య పూర్ణ,మూడ్ బాలు,హరి నాయక్,వెంకటేష్ లావుద్య, రాంసింగ్,రమేష్ బాబు, రాంజీ,కిషన్,హుస్సేన్, లచ్చు,మధుకర్,మాలు, సక్రూనాగరాజు,రామ్ కుమార్, శివ మాలోత్,వీరు, బుచులాల్,జరుపుల ఉపేందర్,రాజు,రమేష్,రాజ్ కుమార్,నాగు నాయక్,పూర్ణ బానోత్,చందు,హతీరామ్, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు హెడ్ కానిస్టేబుల్ రామచంద్ర రావు కు ప్రతిష్టాత్మక ఉత్కృష్ట సేవా పతకం

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.21**

తిరువూరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ పరిసర ప్రాంత ప్రజలందరికీ సుపరిచితుడుగా కులమతాలకు పార్టీలకు అతీతంగా అందరి చేత మన్ననలు అందుకుంటున్న రాజబోయిన రామచంద్ర రావు ( హెడ్ కానిస్టేబుల్ ) గా పోలీస్ డిపార్ట్మెంట్ లో ఆయన అంకిత భావం నిబద్దత సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఉత్కృష్ట సేవ పతకం ప్రకటించింది త్వరలోనే ఒక వేదికపై ఈ పథకాన్ని అందుకున్నట్లు ఆయన వెల్లడించారు.



రాజబోయిన రామచంద్ర రావు సేవలను గుర్తిస్తూ వారికి ఈ పతకాన్ని అందించడం చాలా సంతోషకరమని భవిష్యత్తులో వారు తమ వృత్తి జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పలువురు పోలీస్ సిబ్బంది ఆకాంక్షించి రామచంద్రరావు శుభాకాంక్షలు తెలిపారు

## తిరువూరు మండలం జి.కొత్తూరు లో రేషన్ డీలర్ చేతివాటం - కేసు నమోదు చేసిన తాసిల్దార్

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 21**

తిరువూరు మండలం జి.కొత్తూరులో రేషన్ డీలర్ చేతివాటం రేషన్ బియ్యం పట్టివేత గత రెండు రోజుల క్రితంఎన్‌టీఆర్ జిల్లా డీఎస్ఓ ఆదేశాల మేరకు తహశీల్దార్ ఆధ్వర్యంలో తిరువూరు మండలం,జి.కొత్తూరు గ్రామంలోని రేషన్ షాప్ పీడీ ఎస్ డిటి,రెవెన్యూ సిబ్బంది తనిఖీ చేశారు.

అయితే రేషన్ బియం ను ఏరే ఇంటిలో నిల్వ ఉంచడంతో. 65,బస్తాల బియ్యాన్ని వాటిని సీజ్ చేశారు.ఈసరుకును బ్లాక్ మార్కెట్‌కు తరలించేందుకు ఉంచినట్లు గుర్తించి సంబంధిత వ్యక్తిపై6.ఏ - కేసుతో పాటు క్రిమినల్ కేసు కూడా నమోదు చేస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు.



# తిరువూరు నూతన రెవెన్యూ డివిజనల్ అధికారిగా

**- ఏ.కుమార్ నియామకం - నూతనంగా బాధ్యతలు స్వీకరణ**



మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.21

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు రెవిన్యూ డివిజనల్ అధికారిగా ఏ.కుమార్ నియమకం నూతన బాధ్యతలు స్వీకరించిన అధికారి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన తాజా బదిలీలలో భాగంగా తిరువూరు నూతన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఏ.కుమార్ నియమితులయ్యారు ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన పేమట నూత్రముగా బాధ్యతలను సేకరించారు.

# టిడిపి ఆధ్వర్యంలో విస్సన్నపేటలో వల్లభనేని గిరిబాబు (ఎన్నారై )ఇఫ్తార్ విందులో

**- (ఎన్నారై )గిరిబాబుకు ఘనముగా సత్కారం**

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విస్సన్నపేట న్యూస్,మార్చి. 20



గురువారం టిడిపి ఆధ్వర్యంలో ఎన్నారై వల్లభనేని గిరిబాబు సౌజన్యంతో విసన్నపేటలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గిరిబాబు స్వయంగా ఉపవాస దీక్షపరులకు ఆహారాన్ని వడ్డించారు

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రాయల సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు కొంగల శ్రీనివాసరావు,యువ నాయకుడు మాగంటి సత్యనారాయణ చౌదరి,ఏఎంసీ డైరెక్టర్ రాంబాబు,పిఎసిఎస్ చైర్మన్ కంభంపాటి బద్రీనాథ్,మండల కార్యదర్శి ఆకుల సత్యనారాయణ,మండల అధ్యక్షుడు షేక్ యాసిన్,అడపా శ్రీనివాసరావు,చింతల తేజ,బిజెపి మండల అధ్యక్షుడు జి.మధు,పులపాక బాబు,మైనార్టీ నాయకులు షేక్ సుభాని,షేక్ బహదూర్ భాష,మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ జానీ,ఎనిమిదవ వార్డు షేక్ అలీషా,షేక్ ఖాదర్ భాష,పఠాన్ కాలేశా,సయ్యద్,షరీఫ్,సుప్రీం భాష,హన్ను సయ్యద్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ సంబంధం అనుమానముతో గొడ్డలితో దాడి - నిందితుడిని అరెస్టు చేసిన

**ఏ.కొండూరు పోలీస్**

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,మార్చి. 21




ఏ.కొండూరు మండలం పెద్దతండ లో అక్రమ సంబంధం అనుమానంతో గొడ్డలితో దాడి చేసిన నిందితుడు నిందితుడును అదుపులోకి తీసుకొని కేస్ ఫైల్ చేసిన ఏ.కొండూరు పోలీస్

ఏ. కొండూరు మండల పెద్ద తండా గ్రామానికి చెందిన నిందితుడు లావూరి సీతారాం (37 సంవత్సరాలు)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా నిందితుడు తన చేసిన నేరాన్ని స్వచ్ఛందంగా ఒప్పుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. కుటుంబ సమస్యల కారణంగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపాడు. తన భార్యకు చీమలపాడు గ్రామానికి చెందిన మరొక వ్యక్తి అయిన పాతాపంచల జమలయ్య (వయస్సు 40) తో అక్రమ సంబంధం ఉన్నదనే అనుమానం కలిగినట్లు వెల్లడించాడు. ఈ అనుమానం వల్ల బాధితుడిపై ద్వేషం పెంచుకున్నాడు. తన పరువు పోతుందనే భావనతో కోపోద్రిక్తుడయ్యాడు. దీంతో బాధితుడిపై ముందుగా ప్రణాళిక ప్రకారం హత్య చేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడిఘటన జరిగిన రోజు బాధితుడిని పెద్దతండా గ్రామ శివార్లలో ఎన్ ఎస్ పి కాలువ సమీపంలో అడ్డగించి తన వెంట తెచ్చుకున్న గొడ్డలితో దాడి చేసినట్లు వెల్లడి ఈ దాడిలో బాధితుడు తలకు మరియు శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలు పొందాడు. గాయాల కారణంగా బాధితుడు స్పృహ కోల్పోయినట్లు సమాచారం అనంతరం నిందితుడు అక్కడి పారిపోయినట్లు సమాచారం గాయపడిన వ్యక్తిని కుటుంబ సభ్యులు వెంటనే హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. వైద్యులు ప్రస్తుతం బాధితుడికి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. విచారణలో భాగంగా నిందితుడు ఉపయోగించిన గొడ్డలిని పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిపై ఏ. కొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబర్ 21 / 2026.యు /ఎస్.109 బిఎన్ఎస్ ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసినట్లు పోలీస్ సమాచారం మధ్యవర్తుల సమక్షంలో అన్ని విధానాలు పూర్తి చేశారు. నిందితుడిని చట్టపరమైన విధానంలో అరెస్ట్ చేసి కారణాలు తెలియజేశారు. ఈ కేసులో ఫరథర్ ఇన్వెస్టిగేషన్ సాగుతున్నట్లు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు జరుగుతుందని నిందితుడిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అని వెల్లడించిన పోలీసు అధికారులు ప్రజలు వ్యక్తిగత వివాదాలను చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకోవాలనిఏ.కొండూరు పోలీసులు ఈ సందర్భంగా సూచించారు.

# తిరువూరు పట్టణంలో పేద ముస్లింలకు రంజన్ తోఫా పంపిణీ చేసిన

**- అల్లాహ్ దైవ సేవకురాలు హబిదా ఖాతూన్!**

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 21



తిరువూరు పట్టణం లైన్ బజార్ లో అభిదా ఇంటి వద్ద అభిదా ఆరిఫ్ అండ్ సన్స్ పేరిట పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన అల్లాహ్ దైవ సేవకురాలు అభిదా ఖాతున్

రంజాన్ తోఫా పంపిణీ చేయటం తో పేద ముస్లిం మహిళలలో వెల్లివిరిసిన ఆనందం

ప్రతీ ఏడాది పేదలందరూ సంతోషం గా రంజాన్ పండుగ జరుపుకోవాలనేదే అభిదా సంకల్పం అభిదా కు కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం మహిళా సహోదరిలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన హబిదా ఖాతూన్.

# గడపగడపకు 'రైతన్న మీ కోసం': అన్నదాతను రాజు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మచిలీపట్నం

కృష్ణా జిల్లా మచిలీపట్నం నార్త్ మండలం, కానూరు పంచాయతీ పరిధిలోని జీ. కానూరు గ్రామంలో బుధవారం "రైతన్న మీ కోసం" డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వ పథకాలపై విస్తృత అవగాహన కల్పించారు.అన్నదాత సుఖీభవతో రైతుల్లో హర్షం?ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. "అన్నదాత సుఖీభవ" నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావడంతో ప్రతి రైతు కుటుంబం నేడు సంతోషంగా ఉందన్నారు. రైతులను రాజుగా చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు.సాగు పద్ధతులపై అవగాహన -- ప్రకృతి వ్యవసాయంకేవలం పథకాలే కాకుండా, సాగులో ఆధునిక మరియు ప్రకృతి పద్ధతులను పాటించాలని ఆయన రైతులకు సూచించారు. రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని కోరారు.?బిజామృతం ఢ విత్తన గుళికలు, బీజ అమృతం తయారీ విధానం మరియు విత్తన గుళికల వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు స్వయంగా



వివరించారు.?శాస్త్రీయ పద్ధతులు పాటించి సాగు ఖర్చు తగ్గించుకుంటూ, ఆదాయం పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ 5 ప్రధానాంశాల ప్రచారంప్ర భుత్వం కొత్తగా ప్రకటించిన ఐదు కీలక అంశాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో రైతుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వర ప్రసాద్, వీఆర్వో సుబ్బయ్య దాస్, కోపరేటివ్ బ్యాంక్ సెక్రటరీ అడపా శ్రీనివాసరావుతో పాటు ప్రముఖ నాయకులు గోపు వెంకటరమణ, గణపబ త్తుల చోడమనిరావు, గణపబతుల తాత య్య, దివి రంగబాబు, పుప్పాల నాగేశ్వరావు, చిటికీనేటి పాండురంగారావు, మరుబోయిన వెంకటాచలం పాల్గొన్నారు. వీరితో పాటు స్వర్ణ గ్రామ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమం కానూరు రైతాంగంలో కొత్త భరోసాను నింపింది.

# నాడు ధ్వంసం.. నేడు మౌనం ఎందుకు? తాళ్లపాలెంలో శిలాఫలకాల విధ్వంసంపై ఎంక్వయిరీ ఏది?

మచిలీపట్నం

గత వైసీపీ ప్రభుత్వ పాలనలో మచిలీపట్నం నియోజకవర్గం, తాళ్లపాలెం పంచాయతీలో జరిగిన ఒక దుశ్చర్య ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో చర్చనీయాంశంగా మారింది. అభివృద్ధికి సాక్ష్యాలుగా నిలవాల్సిన శిలాఫలకాలను రాజకీయ కక్షలతో ధ్వంసం చేసిన నిందితులు నేటికీ స్వేచ్ఛగా తిరుగుతుండటంపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి.

అసలేం జరిగింది?తంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మచిలీపట్నం రూరల్ పరిధిలోని తాళ్లపాలెంలో పలు రోడ్ల నిర్మాణానికి అధికారులు, నాయకులు శంకుస్థాపనలు చేశారు. దానికి గుర్తుగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను వైసీపీ అధికారంలోకి రాగానే గుర్తు తెలియని వ్యక్తులు (అప్పటి అధికార పార్టీ అనుచరులు) దారుణంగా ధ్వంసం చేశారు.

కలెక్టర్‌కు అర్జీ ఇచ్చినా కదలని యంత్రాంగంనాడు ఈ విధ్వం సంపై టీడీపీ నాయకులు అప్పటి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పి ంచారు. "విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చిన అధికారులు, నాటి ప్రభుత్వ ఒత్తిళ్లతో ఆ ఫైలును అటకెక్కించారు. శిలాఫలకాలను పగులగొట్టిన వారిపై



కనీస చర్యలు తీసుకోకపోవడమే కాకుండా, కనీసం విచారణ కూడా పూర్తి చేయలేదు.ఇప్పుడైనా న్యాయం జరుగుతుందా?నేడు రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపే మంత్రి కొల్లు రవీంద్ర గారు ఈ విషయంపై దృష్టి సారించాలని కార్యకర్తలు కోరుతున్నారు. నాడు శిలాఫలకాలను ధ్వంసం చేసిన వ్యక్తులు ఎవరు? వారి వెనుక ఉన్న సూత్రధారులు ఎవరు? అనే అంశాలపై తక్షణమే ఎంక్వయిరీ వేయాలి.ప్రభుత్వ ఆస్తులను, అభివృద్ధి చిహ్నాలను అవమానించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

?కార్యకర్తల ఆవేదన:'నాడు మేం పడ్డ కష్టం, మా నాయకులు వేసిన పునాదులకు సాక్ష్యమైన ఆ శిలాఫలకాలు నేటికీ అవమానకర స్థితిలో ఉన్నాయి. మన ప్రభుత్వం ఉన్నప్పుడైనా ఆ దుర్మార్గులకు శిక్ష పడాలి. అప్పుడే కార్యకర్తలకు మనోధైర్యం లభిస్తుంది" అని తాళ్లపాలెం టీడీపీ నేతలు ఘంటాపథంగా చెబుతున్నారు.అభివృద్ధిని అడ్డుకుని, రాళ్లను సైతం ద్వేషించిన వైసీపీ నాయకుల తీరుపై ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

# నంద్యాల మీదుగా బెంగళూరు, కలకత్తాకు వారంతపు రెగ్యులర్ ట్రైన్

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

ఒక సంవత్సరం నుంచి స్పెషల్ ఎక్స్ ప్రెస్ గా నడుస్తున్న రైలు నెంబర్ 02683/02684 సంత్రగాచి- ఎల్వాంక-సంత్రగాచి కి నడుస్తున్న వారంతపు స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసు ట్రైన్ ఆన్ డిమాండ్ గా పరిగణించి దక్షిణ మధ్య రైల్వే శాఖ 02- ఏప్రిల్ 2026 నుండి రెగ్యులర్ వారంతపు ఎక్స్ ప్రెస్ గా రైలు నెంబర్ 18063 ఉంటుందని రైల్వే అధికారులు సూచించారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం తెలిపారు. ఈ రైలు ప్రతి గురువారం సంత్రగాచి(కలకత్తా)నుండి బయలుదేరి దువ్వాడ, విజయవాడ మీదుగా నంద్యాలకు మరుసటి రోజు శుక్రవారం మధ్యాహ్నం 3:15 గంటలకు చేరి, ఎల్వాంక(బెంగళూరు) వైపు



బయలుదేరుతుందని, . 18064 రైలు నెంబర్ ఎల్వాంక లో ప్రతి శనివారం ఉదయం 4:50 నిమిషాలకు బయలుదేరి అనం తపురం, డోన్ మీదుగా నంద్యాలకు మధ్యాహ్నం 1:00 గంట లకు చేరుకొని విజయవాడ, దువ్వాడ మీదుగా సంత్ర గాచికి మరుసటి రోజు సాయంత్రం ఆదివారం 5 గంటలకు చేరుకు ంటుందన్నారు. .ఈ రైలు మొత్తం ఏ.సీ బోగీలతో నడుస్తుందని, స్పెషల్ ఎక్స్ ప్రెస్ గా ఉన్నప్పుడు ధర అధికంగా ఉండేది ఇప్పు డు రెగ్యులర్ రైలు కావడంతో 30% ధర తక్కువగా ఉంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల మీదుగా కలకత్తా, బెంగళూరుకు వెళ్లే నంద్యాల పార్లమెంట్ రైలు ప్రయాణికులు, నంద్యాల జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# మొగలిచెర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామివారి భక్తుల అనుభవాలు

**- ఆరుబయట దీక్ష..**

లింగసముద్రం మార్చి 20

కొన్నాళ్ల క్రితం నలుగురు సభ్యులున్న ఒక కుటుంబం శ్రీ స్వామివారి మందిరం వద్దకు వచ్చింది..చిత్రమైన సమస్యతో బాధపడుతున్నారు వాళ్ళు..భార్యా భర్తా ఇద్దరు కుమారులు..ఆ ఇద్దరు కుమారులు కూడా పదిహేను సంవత్సరాల వయసు పై బడిన వారే..కుటుంబం లో ఉన్న ఇద్దరు పిల్లలకూ మానసిక స్థితి సరిగాలేదు..ఒక గంట ప్రవర్తించినట్లు..మరో గంటలో ప్రవర్తించరు.. ఒక రోజులోనే వాళ్ళ ప్రవర్తన మారిపోతూ ఉంటుంది..ఉన్నట్టుండి బాధ పడుతున్నట్లు మెలికలు తిరిగి పోతారు..మరి కొద్దిసేపటికే మామూలుగా వుంటారు..వీళ్ల ఇద్దరినీ తీసుకొని ఆ తల్లి తండ్రి శ్రీ స్వామివారి మందిరానికి చేరారు.శ్రీ స్వామివారి మందిరానికి ఉత్తరంగా ఉన్న రావిచెట్టు క్రింద ఉన్న అరుగు మీదే ఉండేవాళ్ళు..రోజూ ఉదయం సాయంత్రం శ్రీ స్వామివారి మందిరం లో ప్రదక్షిణాలు చేయడం మొదలుపెట్టారు..వీళ్ళను నేను గమనిస్తూనే వున్నాను..ఎండగా వున్నా..వర్షం కురుస్తున్నా కూడా ఆ కుటుంబం ఆ అరుగు మీదే వుంటున్నారు తప్ప..తలదాచుకోవడానికి రూము ల్లోకి రావడం లేదు..కొద్దిగా ఆశ్చర్యం గా ఉండేది నాకు..ఆరుబయట..ఏ ఆచ్ఛాదనా లేకుండా..కేవలం రావి చెట్టు నీడలో.. వీళ్ళు ఎలా వుండగలుగుతున్నారా? అని.ఒకరోజు కుతూహలం ఆపుకోలేక..వీళ్ళ వివరాల కోసం మా సిబ్బందిని అడిగాను..ఈ కుటుంబం..పొన్నలూరు మండలంలోని లింగంగుంట గ్రామం..ఇళ్లు కట్టే మెస్త్రీ పని చేస్తుంటాడు అతను.తనకొచ్చిన ఆదాయం లోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు..ఇద్దరు మొగపిల్లలు..పెద్ద పిల్లవాడు ఇంటర్మీడియట్ చదువు తున్నాడు..రెండవవాడు పదవతరగతి చదువుతున్నారు.. ఉన్నంతలో బాగానే జరిగిపోతున్న సంసారం లో చిన్న కుమారుడి మానసిక స్థితి లో మార్పు వచ్చింది..పిచ్చి పిచ్చిగా ప్రవర్తించసాగాడు..మరో వారం కల్లా పెద్దకుమారుడూ అలానే మారిపోయాడు..ఇవన్నీ గ్రహ బాధలనీ..ఇవి తొలగిపోవాలంటే మొగలిచెర్ల లోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారి వద్దకు వెళ్లి కొన్నాళ్ల



పాటు శ్రీ స్వామివారి ని కొలుస్తూ వుండమని కొందరు చెప్పారు. ఆ మాట ఈ దంపతుల మనసులో నాటుకుపోయింది..ఒక క్షణం కూడా ఆలస్యం లేకుండా..పిల్లలను తీసుకొని మొగలిచెర్ల లోని శ్రీ స్వామివారి మందిరానికి చేరారు.ప్రతిరోజూ క్రమం తప్పకుండా ఉదయం, సాయంత్రం..శ్రీ స్వామివారి సమాధి మందిరానికి నూట ఎనిమిది ప్రదక్షిణాలు చేయసాగారు..పది రోజులు గడిచిపోయాయి..పిల్లల ప్రవర్తన లో మార్పు వస్తున్నది.. ముందుగా చిన్న పిల్లవాడు మామూలుగా మారాడు..మరో పదిరోజుల కల్లా పెద్దవాడి ప్రవర్తన కూడా మారిపోయింది..ఆ తల్లీ తండ్రీ సంతోషానికి అవధులు లేవు..వాళ్ళు శ్రీ స్వామివారి వద్ద నలభై రోజులు ఉంటామని మ్రొక్కుకున్నారు..కానీ ఇరవై రోజుల్లోనే పిల్లలకు స్వస్థత ఏర్పడింది..అంతమాత్రం చేత వాళ్ళు వాళ్ళ ఊరికి వెళ్లిపోలేదు..శ్రీ స్వామివారి మందిరం వద్దే..ఆ చెట్టుకిందే వున్నారు..మందిరం లో చిన్న చిన్న పనులు చేయసాగారు..ఆ భార్యా భర్తా ఇద్దరూ మందిరం వద్ద పనులకు రాసాగారు..క్రమంగా మందిరం వద్దే ఏదో ఒక పని చేసుకుంటూ కాలం గడపసాగారు..నలభై రోజుల పాటు శ్రీ స్వామివారిని కొలుద్దామనుకున్న ఆ కుటుంబం మూడు నెలల పాటు ఉండిపోయింది..పిల్లలిద్దరూ వాళ్ళ ఊరు వెళ్లి తమ తమ పరీక్షలు వ్రాసి వచ్చారు..మంచి మార్కులతోనే పాసయ్యారు..నలభై రోజుల తర్వాత కూడా ఆ కుటుంబం ఆ చెట్టు క్రింద ఉన్న అరుగు వద్ద నుంచి రూము లోకి రాలేదు..అక్కడే వున్నారు.పిల్లలిద్దరూ పనికిరాకుండా పోతారేమోనని దిగులుపడ్డ ఆ దంపతులకు వాళ్ళు మళ్లీ మామూలు మనుషులవడానికి శ్రీ స్వామివారి ఆశీస్సులే కారణమని ప్రగాఢంగా నమ్మారు..మూడు నెలల తరువాత..వాళ్ళ ఊరికి వెళ్లేముందు..వాళ్ళను అడిగాను.."ఇన్నాళ్లూ ఆ చెట్టు క్రింద ఎలా వుండగలిగారూ?.." అని.."అయ్యా..మేము అనుకున్నది కాదు.. మొదటిరోజు ఇక్కడికి వచ్చినప్పుడు..ఆరోజు రాత్రి నాకు స్వప్నం లో ఒక యోగి కనబడి..మమ్మల్ని ఇక్కడే వుండమని ఆదేశించాడు..అది శ్రీ స్వామివారి ఆదేశం అనుకొని..మేము అక్కడే ఉండిపోయాము..ఎండయినా.. వాన అయినా..అక్కడే వున్నాము..మేము అనుకున్న నలభై రోజుల దీక్ష లో ఇది కూడా ఒక భాగం అనుకున్నాము..చిత్రంగా మాకు ఎటువంటి ఇబ్బందీ కలుగలేదు..ఆ స్వామి మమ్మల్ని కాపాడాడు.." అని చెప్పాడు..శ్రీ స్వామివారి వద్ద నిరంతరమూ ఉన్నామనీ..అన్ని పనులూ సక్రమంగా చేస్తున్నామనీ..ఒక్కొక్కసారి కొద్దిగా గర్వంగా అనుకుంటాము..ఇటువంటి వారికున్న భక్తిలో ఎంత శాతం మనలో ఉందీ అని మాత్రం అనుకోము.. అందుకే అటువంటి వారిని అన్నివేళలా దైవం అడుగడుగునా కాపాడతాడు..సర్వం.శ్రీ దత్తకృప!.శ్రీ దత్తాత్రేయ స్వామివారి మందిరం వద్ద ఏర్పాట్లు కొఱకు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : పవని కృష్ణ కిరీటి : 72078 75712(పవని నాగేంద్ర ప్రసాద్..శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం..మొగలిచెర్ల గ్రామం..లింగసముద్రం మండలం.. ప్రకాశం జిల్లా.. పిన్ : 523 114..సెల్..94402 66380 ఢ 99089 73699).

## మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని ముట్టడించిన ఆశా కార్యకర్తలు



నారాయణపేట : తమ డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ముట్టడించారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే కోరుతూ పెద్ద సంఖ్యలో ఆశా కార్యకర్తలు అక్కడికి చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొన్ని రోజులుగా ఆశా కార్యకర్తల సమస్యలపై పోరాటాలు చేస్తున్నా గాని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీఐటీయూ నాయకులు ఆరోపించారు.ఆశా వర్కర్లకు రూ. 18 వేలు వేతనం వెంటనే అమలు చేయాలని, ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం తగ్గించి, అదనపు భత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలన్నారు. గర్భిణిలు, శిశు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశాలకు ప్రత్యేక గౌరవ వేతనం ఇవ్వాలి. ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించాలన్నారు.

# సికింద్రాబాద్, విజయవాడ రూట్లల్లో మెము ప్యాసింజర్లు క్యాన్సిల్



హైదరాబాద్, మార్చి 20:సికింద్రాబాద్, విజయవాడ, గుంటూరు సహా వివిధ మార్గాల్లో రోజూ రాకపోకలు సాగించే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు సూచనలు ఇచ్చారు. వేలాదిమంది ప్రయాణికుల రోజువారీ ప్రయాణంలో భాగమైన మెము ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసినట్లు తెలిపారు. ఈ రద్దు తాత్కాలికమే. నేడు, రేపు.. అంటే 20, 21వ తేదీల్లో ఆయా రైళ్లేవీ కూడా ప్రయాణికులకు అందుబాటులో ఉండవు. మొత్తం 10 రైళ్లు రద్దయ్యాయి.మెము ప్యాసింజర్ రైళ్ల రద్దుకు గల కారణాలను దక్షిణ మధ్య రైల్వే అధికారులు పూర్తిగా వెల్లడించట్లేదు గానీ.. ఆపరేషన్ కార్యకలాపాల వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దీనివల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్లు తెలిపారు. అధికారులు తీసుకున్న తాజా నిర్ణయం వల్ల 10 వేర్వేరు మార్గాల్లో ప్రయాణికల రాకపోకలు ప్రభావితం అయ్యాయి. ఆదివారం వరకు లేదా తదుపరి ఆదేశాలు వెలువడేంత వరకు రద్దు కొనసాగుతుంది.
వీటితో పాటు ఆపరేషనల్ కారణాలతో పలు ఎంఎంటీఎస్ రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ రద్దు నేటి నుండి అమలవుతాయి. 47191 లింగంపల్లి- ఫలక్‌నుమా, 47170 ఫలక్‌నుమా- లింగంపల్లి, 47187 లింగంపల్లి- ఫలక్‌నుమా, 47166 ఫలక్‌నుమా- లింగంపల్లి, 47207 ఫలక్‌నుమా- తెలాపూర్, 47159 తెలాపూర్ ఉందానగర్, 47192 లింగంపల్లి- ఫలక్‌నుమా, 47167 ఫలక్‌నుమా- లింగంపల్లి, 47220 ఫలక్‌నుమా- లింగంపల్లి, 47228 మేడ్చల్- సికింద్రాబాద్, 47229 సికింద్రాబాద్- మేడ్చల్, 47237 మేడ్చల్- సికింద్రాబాద్ ఉన్నాయి.అలాగే 47238 సికింద్రాబాద్- మేడ్చల్, 47242 మేడ్చల్- సికింద్రాబాద్, 47245 సికింద్రాబాద్- మేడ్చల్), 47235 ఘట్కేసర్-సనత్‌నగర్, 47236 సనత్‌నగర్- ఘట్కేసర్ ఎంఎంటీఎస్ రైళ్లను కూడా రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

## బీసీల ఆగ్రహం చూస్తారు.. ప్రభుత్వంపై గంగుల కమలాకర్ ఫైర్



హైదరాబాద్, మార్చి 20: తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీలకు కేటాయించాల్సిన రూ.20 వేల కోట్ల బడ్జెట్ ఎటు పోయిందని ప్రశ్నించారు. ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని.. వారిని మోసం చేసిందని ఆరోపించారు. తులం బంగారం ఇస్తామని ఇవ్వకుండా చెవిలో పూలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వ డొల్లతనం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చిందని మంత్రి ప్రకటించారని.. ఇప్పుడేమో కేసీఆర్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అబద్ధాలు చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బడ్జెట్‌లో కోతల విధించారని.. ఇంతలా కోతల విధించిన బడ్జెట్‌ను ఇప్పుడే చూస్తున్నానని విమర్శించారు. బీసీల ఆత్మగౌరవ భూములను లాగే ప్రయత్నాలు చేస్తున్నారని.. బీసీల చెవిలో పువ్వులు పెట్టి మోసం చేశారని ఆరోపించారు. త్వరలోనే బీసీల ఆగ్రహం చూస్తారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు.

## కుంభకోణాల కోసమే ఈ బడ్జెట్.. ప్రజాప్రయోజనం ఏదీ లేదు



: మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

హైదరాబాద్ : బడ్జెట్ మొత్తం మోసమని, అన్ని వర్గాల ప్రజల చెవిలో కాంగ్రెస్ ప్రభుత్వం పువ్వులు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి విమర్శి ంచారు. బడ్జెట్ మొత్తంలో ఎక్కడ కూడా ప్రజ లకు ఇచ్చిన హామీలు నెరవేర్చే అంశమే లేదన్నారు. ఆరు గ్యారంటీల ఊసే తీయలేదని మండిపడ్డారు. కేవలం కుంభకోణాల కోసమే కాంగ్రెస్ సర్కారోళ్లు ఈ బడ్జెట్ పెట్టుకున్నరని ఆరోపించారు.నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉ ద్యోగుల సమస్యలపై బడ్జెట్‌లో ఎలాంటి అంశం లేదని విమర్శించారు. రైతు భరోసాను ఇచ్చిన మాట ప్రకారం ఈ సారైనా ఎకరానికి రూ.15 వేలకు పెంచుతారని ఆశించామని, కానీ ఊసే తీయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆఖరికి ఆ రూ.12 వేల చొప్పున కూడా ఎప్పుడు ఇస్తారో చెప్పలేదని ధ్వజమెత్తారు. రైతులకు ఏడాదికి రూ.12 వేల అంశం కూడా ఉత్తమాటగానే మిగిలిపోయిందని విమర్శి ంచా రు.ఇక మ హిళకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల సందర్భంగా రేవం త్‌రెడ్డి తోసహా కాంగ్రెస్ నేతలు జోరుగా ప్రచారం చేశారని, కానీ అధికారంలోకి వచ్చి రెండు న్నరేళ్లు అవు తున్నా ఆ హామీని నెరవేర్చలేదని జగదీష్ రెడ్డి వ్యాఖ్యా నించారు. ఇది ఆడబిడ్డలను దగా చేయ డమే నని మండిపడ్డారు. వృద్ధాప్య పిం చన్‌లు, విక లాంగ పించన్‌ల విషయంలో కూ డా ప్ర భు త్వం మాటతప్పిందని విమర్శిం చారు. వృ ద్ధు లకు రూ.4 వేలు, వికలాంగులు రూ.6 వే లు ఇస్తామని చెప్పి మోసంచేశారని ఆగ్రహించారు.

# కల్తీ చేస్తే కఠిన చర్యలు.. డీసీపీ గైక్వాడ్ వైభవ్ హెచ్చరిక



హైదరాబాద్: నగరంలో ఆహార కల్తీపై కట్టుదిట్టమైన చర్యలకు పోలీసులు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్..ూదీచీతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు.ఈ ప్రత్యేక బృందంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ సిబ్బంది కలిసి సుమారు 32 మంది సభ్యులు ఉంటారని గైక్వాడ్ వైభవ్ తెలిపారు. వీరు జీహెచ్ఎంసీ ఫుడ్ ఇన్స్పెక్టర్లతో కలిసి నగరవ్యాప్తంగా జాయింట్ రైడ్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఆహార పదార్థాల్లో కల్తీ ఎక్కువగా జరుగుతోందని.. ముఖ్యంగా పాలు, నాన్-వెజ్ కల్తీ చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ సమస్యను అరికట్టేందుకు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, పదే పదే ఇలాంటి కార్యకలాపాల్లో పట్టుబడితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా, కల్తీ ఆహారం విక్రయించే దుకాణాలను సీజ్ చేసే చర్యలూ చేపడతామని తెలిపారు. కల్తీ ఆహార పదార్థాల గురించి సమాచారం ఉంటే వెంటనే 8712661212 నంబర్‌కు వివరాలు అందించవచ్చని సూచించారు.

## చట్టసభల్లో చర్చ అంటేనే ప్రభుత్వం లాగు తడుస్తోంది.. మధుసూదనాచారి ఎద్దేవా



హైదరాబాద్, మార్చి 20:చట్టసభల్లో చర్చ అంటేనే ప్రభుత్వం లాగు తడుస్తోందని మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనచారి ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు అసెంబ్లీలో జవాబు ఇవ్వని పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండటం లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తుందని మధుసూ దనచారి మండిపడ్డారు. ప్రతిపక్షాలు అడిగిన ఏ ఒక్కదానికీ జవాబివ్వని పరిస్థితి ఉందని విమర్శించారు. మేం లేవనెత్తిన అంశలపై పలాయనం చిత్తగించడం కనిపిస్తోందని అన్నారు. ఎగవేతలు, ఎదురుదాడి, అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్రలో ఇంత బాధ్యతారాహిత్యమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని అన్నారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతామని హెచ్చరించారు.

# తెలంగాణ శాసనసభ సోమవారానికి వాయిదా



హైదరాబాద్, మార్చి 20: తెలంగాణ శాసనసభ వాయిదా పడింది. ఈరోజు సభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.3,24,234 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు ఆర్థిక మంత్రి. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్ ప్రసంగం పూర్తి అయిన అనంతరం స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు.
కాగా... ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం కొనసాగతుండగానే సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. అన్ని వర్గాలను మోసం చేశారంటూ.. చెవిలో పూలు పెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. బడ్జెట్ ప్రతులను చించివేశారు. బడ్జెట్ మొత్తం మోసం.. మోసమంటూ బీఆర్ఎస్ సభలో నిరసనలు తెలిపింది. ఆరు గ్యారంటీలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవంటూ బీఆర్ఎస్ నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు.బడ్జెట్ ప్రతులను చించడం బాధాకరం: దానం నాగేందర్సభ నుంచి బీఆర్ఎస్ నేతల వాకౌట్‌పై ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రసంగం ముగిసే వరకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నీళ్లు కూడా తాగలేదన్నారు. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం బడ్జెట్‌ను విమర్శిస్తూ చెవిలో పువ్వులు పెట్టుకొని వెళ్లిపోయారని మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్ రావు బడ్జెట్ ప్రతులను చించివేయడం బాధాకరమన్నారు. ఈ బడ్జెట్ పేదలు, బీసీ, ఎస్సీ, విద్యార్థులకు ఉపయోగకరమైనదన్నారు. పేదలు, విద్యార్థుల గురించి మాట్లాడే సమయంలోనే బీఆర్ఎస్ వాళ్లు వెళ్లిపోయారని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com